జకీవుల్లా ఖాన్ కుటుంబాన్ని ఆదుకుంటాం

నాంపల్లి: అహ్మద్‌నగర్ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు జకీవుల్లా ఖాన్ కుటుంబాన్ని ఆదుకుంటామని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. గురువారం నాంపల్లి నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో జకీవుల్లా ఖాన్ కుమారుడు మహ్మద్ అబ్దుల్ కలాం బంజారాహిల్స్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్‌ను కలిశారు. జకీవుల్లా ఖాన్ కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నట్లు ఆనంద్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

ఆర్థిక సాయం

చాంద్రాయణగుట్ట: రోడ్డు ప్రమాదంలో మతిస్థిమితం కోల్పోయి కోమాలోకి వెళ్లిన తోటి ఉద్యోగిని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ఉద్యోగులు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేశ్ అన్నారు. ఫలక్‌నుమా ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న వి.శ్రీనివాసులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మతిస్థిమితం కోల్పోయి కోమాలోకి వెళ్లారు. ఆయన ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఆయనకు తోటి ఉద్యోగులు సహాయం అందజేశారు. ఫలక్‌నుమా డిపోలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఆర్.శ్రీకాంత్, రాజు, కె.సుధాకర్ రెడ్డి, ఎం.ఆర్.ఎం.రావు, ఎం.డీ.గులాం గౌస్, విఠల్, విబికె రెడ్డి, విజయ్ కుమార్‌లు ఒక టీమ్‌గా ఏర్పడి ఫలక్‌నుమా, ఇతర డిపోల్లో పని చేస్తూ రిటైర్ అయిన ఉద్యోగులు దాదాపు రెండు లక్షల యాభై వేలు విరాళంగా సేకరించి మొత్తాన్ని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం డిపోలో కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్, డిపో మేనేజర్ రమేశ్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.

కళాకారుల పాదయాత్ర

గోల్కొండ: గోల్కొండ కోటలో పతాకావిష్కరణ వేడుకల సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో జానపద, సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొనే కళాకారులకు రాష్ట్ర పర్యాటక శాఖ వారు టూరిస్టు బస్సుల్లో కోటకు తెచ్చారు. అయితే కార్యక్రమం ముగిసిన అనంతరం బస్సుల కోసం సంస్కృతిక కళాకారులు గోల్కొండ కోట నుంచి మహల్లా గంజ్, బంజారి దర్వాజా వరకు నడుచుకుంటూ వెళ్లారు. తిరుగు ప్రయాణంలో కళాకారులకు సరైన సమయంలో బస్సులు కోటకు రాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఓ వైపు ట్రాఫిక్ జాం, మరో వైపు తమ వాహనం ఎక్కడ ఉందో అంటూ కళాకారులు తమతమ బ్యాగులు చేతుల్లో పట్టుకొని పరుగులు తీస్తూ బస్సులను అందుకున్నారు.

'కోట'వద్ద పర్యాటకుల ఇబ్బందులు

గోల్కొండ: పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన పర్యాటకులకు గోల్కొండ కోటలో జరిగిన పతాకావిష్కరణ వేడుకలు తీవ్ర ఇబ్బందులు కలగజేశాయి. గోల్కొండ కోటలో అధికారులు పర్యాటకులను మధ్యాహ్నం 12 గంటల తర్వాతనే అనుమతించారు. ఉదయం 8 నుంచి కోటకు వచ్చే అన్ని మార్గాల్లో రాకపోకలను ట్రాఫిక్ వారు నిషేధించారు. మక్కాయి దర్వాజా, ఫతేదర్వాజా, బంజారి దర్వాజా గుండా కేవలం పాసులు ఉన్న కార్లకు మాత్రమే అనుమతి ఇచ్చారు. చాలా మంది పర్యాటకుల వాహనాలకు కోటకు వెళ్లడానికి అనుమతి లేకుండాపోయింది. దీంతో వారు సెవన్ టూమ్స్ రోడ్, లంగర్‌హౌస్, రాందేవ్‌గూడ తదితర ప్రాంతాల్లోనేలో 3–4 గంటల వరకు రోడ్లపైన వాహనాలలోనే ఉండిపోయారు. మధ్యాహ్నం ఒంటి గంటకు గానీ వారికి కోటలో అనుమతి లభించింది.

సప్తపది కన్వెన్షన్ హాల్ ప్రారంభం

సంతోష్‌నగర్: కంచన్‌బాగ్ డీఆర్‌డీఓ టౌన్‌షిప్‌లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పునర్నిర్మించిన సప్తపది కన్వెన్షన్ హాల్‌ను ఎంఎస్‌ఎస్ డీజీ అండ్ డీఎస్ రాజాబాబు ప్రారంభించారు. కన్వెన్షన్ హాల్‌కు ఆనుకొని ఉన్న సప్తస్వర్ ఓపెన్–ఎయిర్ థియేటర్‌ను సౌత్ ఎస్టేట్స్ (ఆర్ అండ్‌డీ) సీసీఈ డాక్టర్ అనిల్ ఖురానా సమక్షంలో డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జి.ఎ.శ్రీనివాస మూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ గౌస్ మోహీనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ఇద్దరికి జైలు

విజయనగర్‌కాలనీ: అర్ధరాత్రి తరువాత కూడా వ్యాపారం చేస్తున్న ఇద్దరికి 14 రోజులు జైలు శిక్ష విధించిన ఘటన ఆసిఫ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మెహిదీపట్నం ఎల్ఐసీ కాలనీలో నివసించే మహ్మద్ ఇర్ఫాన్ (19) మెహిదీపట్నం మండిటౌన్ హోటల్‌లో కాషీయర్‌గా పనిచేస్తున్నాడు. ఆసిఫ్‌నగర్ సయ్యద్‌అలీగూడాకు చెందిన మహ్మద్ ముజీబ్ అలీఖాన్ జిర్రా లోని ఫ్రెండ్స్ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో ఉద్యోగి. కాగా ఈ ఇరువురు మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత కూడా వ్యాపారాలు నిర్వహిస్తుండడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని నాంపల్లి క్రిమినల్ కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి బిసి.ఉమాపతిరావు ఇరువురికి 14 రోజులు జైలు శిక్ష విధించారు.

ముగిసిన శ్రీరామ అప్పారావు శత జయంతి వేడుకలు

నాంపల్లి: నృత్య కిన్నెర సంస్థ ఆధ్వర్యంలో ఆధునిక భరతముని పోణంగి శ్రీరామ అప్పారావు శత జయంతి ముగింపు వేడుకలను పురస్కరించుకుని గురువారం రాత్రి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో హైమవతి వోలేటి, కుమారి సంజన సిరిపురవులచే కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్, విశిష్ట అతిథిగా ప్రముఖ నాట్యాచార్యులు ప్రొఫెసర్ అరుణా భిక్షు, గౌరవ అతిథిగా ప్రొఫెసర్ యశోద ఠాకూర్, ఆత్మీయ అతిథిగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం, ప్రత్యేక అతిథిగా ఆకాశవాణి, దూరదర్శన్ వ్యాఖ్యాత పోణంగి బాల భాస్కర్, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ మద్దాళి ఉషాగాయత్రి హాజరై కళాకారులను అభినందించారు. పోణంగి శ్రీరామ అప్పారావు చేసిన సేవలను వక్తలు ఈ సందర్భంగా కొనియాడారు.

త్రివర్ణ శోభితం

అబిడ్స్, చార్మినార్, మెహదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీలు, బస్తీల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఆయా ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులు పాల్గొని జాతీయ జెండాకు వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా మహనీయుల విగ్రహాలు, చిత్రపటాల వద్ద పలువురు నివాళులర్పించారు.

– అబిడ్స్, చార్మినార్, మెహదీపట్నం జోన్ల బృందం


కుద్బిగూడలో..ఎమ్మెల్యే రాజాసింగ్


అనురాగ్ హ్యూమన్ సర్వీసెస్ సెంటర్‌లో..


కార్వాన్‌లో.. ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ తదితరులు


సింగరేణి భవన్‌లో..జీఎం రవి ప్రసాద్




గోషామహల్‌లో.. కాంగ్రెస్ నాయకులు నందకిశోర్ వ్యాస్, పప్పు మాత్రే


వేడుకల్లో డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేని, కేఆర్.రాజ్‌కుమార్


సీతారాంపేటలో.. ఆల పురుషోత్తంరావు తదితరులు


మంగళ్‌హాట్ వనస్థలి స్కూల్‌లో.. వనస్థలి స్కూల్స్ చైర్మన్ ఆర్ అంకిరెడ్డి తదితరులు


వేడుకల్లో స్టేట్ బీజేపీ కార్యాలయ కో ఆర్డినేటర్ డి.గోపాల్‌జీ తదితరులు


అహ్మద్‌నగర్ ఫస్ట్ లాన్సర్‌లోని ఆక్స్‌ఫర్డ్ మిషన్ స్కూల్‌లో..


మదీనాలోని మహ్మద్ క్యాప్ మార్ట్ వద్ద ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, మహ్మద్ ఇలియాస్ బుకారీ


ర్యాలీలో బజరంగ్‌సేనా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్.లక్ష్మణ్‌రావు తదితరులు


దిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. యోగా గురువు బొడ్డు మనోహర్, సాయిలక్ష్మి


ఆగాపురాలో.. ఆల్ ఇండియా ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టు ప్రసాద్ తదితరులు


ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ అనాథాశ్రమంలో..


గోషామహల్‌లోని వాటర్ బోర్డ్ కార్యాలయంలో..


ఎస్‌బీఐ లోకల్ హెడ్ ఆఫీస్‌లో..


విద్యశ్రీ హైస్కూల్‌లో..


కార్వాన్‌లోని ఆరస్తు జూనియర్ కళాశాలలో..



శ్లోకా ది స్కూల్‌లో..


పురానాపూల్‌లో ఎమ్మెల్యే మీర్ జుల్ఫీకర్‌అలీ, కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్


బైక్ ర్యాలీలో సీఆర్‌పీఎఫ్ బృందం


లడ్డూ యాదవ్ ఆధ్వర్యంలో..వేడుకల్లో పాల్గొన్న సినీ నటుడు బ్రహ్మానందం


సిటీ సివిల్ కోర్టులో..


చార్మినార్ వద్ద..


డైమండ్ జూబ్లీ స్కూల్‌లో.. అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ సుజాత గాడె


సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో..


సుల్తాన్‌షాహీ వద్ద..రాకేష్ తివారి


వేడుకల్లో అలీ మస్కతి, మహ్మద్ ఒమర్ ఖాన్


దూద్‌బౌలిలో..


గుడిమల్కాపూర్‌లో.. దేవర వంశీ తదితరులు


టోలిచౌకీలో బి.సాయిబాబాచారి తదితరులు


వేడుకల్లో టి.జీవన్‌సింగ్ తదితరులు


షేక్‌పేట్‌లో..



దుర్గానగర్‌లో..


భట్టీనగర్‌లో..


పటేల్‌నగర్‌లో..

మోడ్రన్ కాలనీలో..

మొగల్‌పురాలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో..

ఎల్బీస్టేడియంలో..

రవీంద్రభారతిలో..


హెచ్చార్సీ ఎదుట జెండా వందనం చేస్తున్న కార్యదర్శి డి.ఆర్.గార్గ్

సెట్విన్‌లో.. చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఎండీ వేణుగోపాల్ రావు.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకుడు యోగ్‌రాజ్‌సింగ్

దారుషిఫాలో సీనియర్ సిటీజన్ సంఘం ఆధ్వర్యంలో..

ఓంకార్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

జూపార్కులో..జూ క్యూరేటర్ డాక్టర్ ఎస్.సునీల్ హీరేమత్

జంగమ్మెట్‌లో.. బాల భక్త సమాజం కమిటీ సభ్యులు


కోఠి ఈఎన్‌టీ ఆసుపత్రిలో..

మహేష్‌నగర్‌లో..

కంచన్‌బాగ్ డీఆర్‌డీఓ టౌన్‌షిప్‌లో..

అంబికానగర్‌లో..

గౌలిపుర గాంధీ బొమ్మ వద్ద..

దారుషిఫా గ్రౌండ్‌లో..

పురానాపూల్‌లో ..

జకీవుల్లా ఖాన్ కుటుంబాన్ని ఆదుకుంటాం

నాంపల్లి: అహ్మద్‌నగర్ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు జకీవుల్లా ఖాన్ కుటుంబాన్ని ఆదుకుంటామని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. గురువారం నాంపల్లి నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో జకీవుల్లా ఖాన్ కుమారుడు మహ్మద్ అబ్దుల్ కలాం బంజారాహిల్స్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్‌ను కలిశారు. జకీవుల్లా ఖాన్ కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నట్లు ఆనంద్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

ఆర్థిక సాయం

చాంద్రాయణగుట్ట: రోడ్డు ప్రమాదంలో మతిస్థిమితం కోల్పోయి కోమాలోకి వెళ్లిన తోటి ఉద్యోగిని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ఉద్యోగులు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేశ్ అన్నారు. ఫలక్‌నుమా ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న వి.శ్రీనివాసులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మతిస్థిమితం కోల్పోయి కోమాలోకి వెళ్లారు. ఆయన ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఆయనకు తోటి ఉద్యోగులు సహాయం అందజేశారు. ఫలక్‌నుమా డిపోలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఆర్.శ్రీకాంత్, రాజు, కె.సుధాకర్ రెడ్డి, ఎం.ఆర్.ఎం.రావు, ఎం.డీ.గులాం గౌస్, విఠల్, విబికె రెడ్డి, విజయ్ కుమార్‌లు ఒక టీమ్‌గా ఏర్పడి ఫలక్‌నుమా, ఇతర డిపోల్లో పని చేస్తూ రిటైర్ అయిన ఉద్యోగులు దాదాపు రెండు లక్షల యాభై వేలు విరాళంగా సేకరించి మొత్తాన్ని స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం డిపోలో కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్, డిపో మేనేజర్ రమేశ్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.

కళాకారుల పాదయాత్ర

గోల్కొండ: గోల్కొండ కోటలో పతాకావిష్కరణ వేడుకల సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో జానపద, సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొనే కళాకారులకు రాష్ట్ర పర్యాటక శాఖ వారు టూరిస్టు బస్సుల్లో కోటకు తెచ్చారు. అయితే కార్యక్రమం ముగిసిన అనంతరం బస్సుల కోసం సంస్కృతిక కళాకారులు గోల్కొండ కోట నుంచి మహల్లా గంజ్, బంజారి దర్వాజా వరకు నడుచుకుంటూ వెళ్లారు. తిరుగు ప్రయాణంలో కళాకారులకు సరైన సమయంలో బస్సులు కోటకు రాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఓ వైపు ట్రాఫిక్ జాం, మరో వైపు తమ వాహనం ఎక్కడ ఉందో అంటూ కళాకారులు తమతమ బ్యాగులు చేతుల్లో పట్టుకొని పరుగులు తీస్తూ బస్సులను అందుకున్నారు.

‘కోట’వద్ద పర్యాటకుల ఇబ్బందులు

గోల్కొండ: పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన పర్యాటకులకు గోల్కొండ కోటలో జరిగిన పతాకావిష్కరణ వేడుకలు తీవ్ర ఇబ్బందులు కలగజేశాయి. గోల్కొండ కోటలో అధికారులు పర్యాటకులను మధ్యాహ్నం 12 గంటల తర్వాతనే అనుమతించారు. ఉదయం 8 నుంచి కోటకు వచ్చే అన్ని మార్గాల్లో రాకపోకలను ట్రాఫిక్ వారు నిషేధించారు. మక్కాయి దర్వాజా, ఫతేదర్వాజా, బంజారి దర్వాజా గుండా కేవలం పాసులు ఉన్న కార్లకు మాత్రమే అనుమతి ఇచ్చారు. చాలా మంది పర్యాటకుల వాహనాలకు కోటకు వెళ్లడానికి అనుమతి లేకుండాపోయింది. దీంతో వారు సెవన్ టూమ్స్ రోడ్, లంగర్‌హౌస్, రాందేవ్‌గూడ తదితర ప్రాంతాల్లోనేలో 3–4 గంటల వరకు రోడ్లపైన వాహనాలలోనే ఉండిపోయారు. మధ్యాహ్నం ఒంటి గంటకు గానీ వారికి కోటలో అనుమతి లభించింది.

సప్తపది కన్వెన్షన్ హాల్ ప్రారంభం

సంతోష్‌నగర్: కంచన్‌బాగ్ డీఆర్‌డీఓ టౌన్‌షిప్‌లో గురువారం 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పునర్నిర్మించిన సప్తపది కన్వెన్షన్ హాల్‌ను ఎంఎస్‌ఎస్ డీజీ అండ్ డీఎస్ రాజాబాబు ప్రారంభించారు. కన్వెన్షన్ హాల్‌కు అనుకొని ఉన్న సప్తస్వర్ ఓపెన్-ఎయిర్ థియేటర్‌ను సౌత్ ఎస్టేట్స్ (ఆర్ అండ్‌డీ) సీసీఈ డాక్టర్ అనిల్ ఖురానా సమక్షంలో డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జి.ఎ.శ్రీనివాస మూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ గౌస్ మొహీనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ఇద్దరికి జైలు

విజయనగర్‌కాలనీ: అర్ధరాత్రి తరువాత కూడా వ్యాపారం చేస్తున్న ఇద్దరికి 14 రోజులు జైలు శిక్ష విధించిన ఘటన ఆసిఫ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మెహిదీపట్నం ఎల్‌ఐసీ కాలనీలో నివసించే మహ్మద్ ఇర్ఫాన్ (19) మెహిదీపట్నం మండిటౌన్ హోటల్‌లో కాషియర్‌గా పనిచేస్తున్నాడు. ఆసిఫ్‌నగర్ సయ్యద్‌అలీగూడాకు చెందిన మహ్మద్ ముజీబ్ అలీఖాన్ జిర్రా లోని ఫ్రెండ్స్ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో ఉద్యోగి. కాగా ఈ ఇరువురు మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత కూడా వ్యాపారాలు నిర్వహిస్తుండడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని నాంపల్లి క్రిమినల్ కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి బిసి.ఉమాపతిరావు ఇరువురికి 14 రోజులు జైలు శిక్ష విధించారు.

ముగిసిన శ్రీరామ అప్పారావు శత జయంతి వేడుకలు

నాంపల్లి: నృత్య కిన్నెర సంస్థ ఆధ్వర్యంలో ఆధునిక భరతముని పోణంగి శ్రీరామ అప్పారావు శత జయంతి ముగింపు వేడుకలను పురస్కరించుకుని గురువారం రాత్రి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో హైమవతి వోలేటి, కుమారి సంజన సిరిపురవులచే కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్, విశిష్ట అతిథిగా ప్రముఖ నాట్యాచార్యులు ప్రొఫెసర్ అరుణా భిక్షు, గౌరవ అతిథిగా ప్రొఫెసర్ యశోద ఠాకూర్, ఆత్మీయ అతిథిగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం, ప్రత్యేక అతిథిగా ఆకాశవాణి, దూరదర్శన్ వ్యాఖ్యాత పోణంగి బాల భాస్కర్, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ మద్దాళి ఉషాగాయత్రి హాజరై కళాకారులను అభినందించారు. పోణంగి శ్రీరామ అప్పారావు చేసిన సేవలను వక్తలు ఈ సందర్భంగా కొనియాడారు.

త్రివర్ణ శోభితం

అబిడ్స్, చార్మినార్, మెహదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గురువారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీలు, బస్తీల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఆయా ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులు పాల్గొని జాతీయ జెండాకు వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా మహనీయుల విగ్రహాలు, చిత్రపటాల వద్ద పలువురు నివాళులర్పించారు.

\- అబిడ్స్, చార్మినార్, మెహదీపట్నం జోన్ల బృందం



కుద్బిగూడలో..ఎమ్మెల్యే రాజాసింగ్

అనురాగ్ హ్యూమన్ సర్వీసెస్ సెంటర్‌లో..

కార్వాన్‌లో.. ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ తదితరులు

సింగరేణి భవన్‌లో..జీఎం రవి ప్రసాద్





గోషామహల్‌లో.. కాంగ్రెస్ నాయకులు నందకిశోర్ వ్యాస్, పప్పు మాత్రే

వేడుకల్లో డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేని, కేఆర్.రాజ్‌కుమార్

సీతారాంపేటలో.. ఆల పురుషోత్తంరావు తదితరులు



మంగళ్‌హాట్ వనస్థలి స్కూల్‌లో.. వనస్థలి స్కూల్స్ చైర్మన్ ఆర్ అంకిరెడ్డి తదితరులు

వేడుకల్లో స్టేట్ బీజేపీ కార్యాలయ కో ఆర్డినేటర్ డి.గోపాల్‌జీ తదితరులు

అహ్మద్‌నగర్ ఫస్ట్ లాన్సర్‌లోని ఆక్స్‌ఫర్డ్ మిషన్ స్కూల్‌లో..



మదీనాలోని మహ్మద్ క్యాప్ మార్ట్ వద్ద ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, మహ్మద్ ఇలియాస్ బుకారీ



ర్యాలీలో బజరంగ్‌సేనా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్.లక్ష్మణ్‌రావు తదితరులు



దిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. యోగా గురువు బొడ్డు మనోహర్, సాయిలక్ష్మి



ఆగాపురాలో.. ఆల్ ఇండియా ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టు ప్రసాద్ తదితరులు

ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ అనాథాశ్రమంలో..



గోషామహల్‌లోని వాటర్ బోర్డ్ కార్యాలయంలో..

ఎస్‌బీఐ లోకల్ హెడ్ ఆఫీస్‌లో..



విద్యశ్రీ హైస్కూల్‌లో..

కార్వాన్‌లోని అరస్తు జూనియర్ కళాశాలలో..

శ్లోకా ది స్కూల్‌లో..



పురానాపూల్‌లో ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్‌అలీ, కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్

బైక్ ర్యాలీలో సీఆర్‌పీఎఫ్ బృందం

లడ్డూ యాదవ్ ఆధ్వర్యంలో..వేడుకల్లో పాల్గొన్న సినీ నటుడు బ్రహ్మానందం



సిటీ సివిల్ కోర్టులో..

చార్మినార్ వద్ద..

డైమండ్ జూబ్లీ స్కూల్‌లో.. అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ సుజాత గాడె



సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో..

సుల్తాన్‌షాహీ వద్ద..రాకేష్ తివారి

వేడుకల్లో అలీ మస్కతి, మహ్మద్ ఒమర్ ఖాన్

దూద్‌బౌలిలో..

గుడిమల్కాపూర్‌లో.. దేవర వంశీ తదితరులు



టోలిచౌకీలో బి.సాయిబాబాచారి తదితరులు

వేడుకల్లో టి.జీవన్‌సింగ్ తదితరులు

షేక్‌పేట్‌లో..

దుర్గానగర్‌లో..

భట్టీనగర్‌లో..



పటేల్‌నగర్‌లో..

మోడ్రన్ కాలనీలో..

మొగల్‌పురాలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో..

ఎల్బీస్టేడియంలో..

రవీంద్రభారతిలో..



హెచ్చార్సీ ఎదుట జెండా వందనం చేస్తున్న కార్యదర్శి డి.ఆర్.గార్గ్

సెట్విన్‌లో.. చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఎండీ వేణుగోపాల్ రావు.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకుడు యోగ్‌రాజ్‌సింగ్

దారుషిఫాలో సీనియర్ సిటిజన్ సంఘం ఆధ్వర్యంలో..

ఓంకార్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

జూపార్కులో..జూ క్యూరేటర్ డాక్టర్ ఎస్.సునీల్ హీరేమత్

జంగమ్మెట్‌లో.. బాల భక్త సమాజం కమిటీ సభ్యులు



కోఠి ఈఎన్‌టీ ఆసుపత్రిలో..

మహేష్‌నగర్‌లో..

కంచన్‌బాగ్ డీఆర్‌డీఓ టౌన్‌షిప్‌లో..

అంబికానగర్‌లో..

గౌలిపుర గాంధీ బొమ్మ వద్ద..

దారుషిఫా గ్రౌండ్‌లో..

పురానాపూల్‌లో ..